ఇంటింటా శ్రీరాముని అక్షింతలు పంపిణీ 6లో..
వేంకటేశ్వర ఆలయంలో వైభవంగా లక్ష పుష్పార్చన 5లో..



జగిత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

రంగుల హరివిల్లు

జగిత్యాలలో ఘనంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు

జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 126 మంది మహిళలు

విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్, మున్సిపల్ చైర్మన్

జగిత్యాల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ వేదికగా ఆదివారం 'ఆంధ్రజ్యోతి- ఏబీఎన్' ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, రియల్ పార్ట్‌నర్స్ స్వర్గసీమ సుకేతన, స్థానిక పార్ట్‌నర్ సూర్య గ్లోబల్ హైస్కూల్, మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల సహకారాలతో ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి 126 మంది మహిళలు, విద్యార్థినులు హాజరై అవనికి రంగులు అద్దారు. పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఆవరణలో జరిగిన పో టీల్లో మహిళలు పోటీ పడి ముగ్గులు వేశారు. విజేతలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జ్యోతి, సూర్య, మానస ఎక్స్‌లెన్స్ పాఠశాలల డైరెక్టర్లు హరి చరణ్‌రావు, అజితరావు, మానస ఎక్స్‌లెన్స్ ప్రిన్సిపాల్ రజిత రావు, సూర్య గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ బోయినిపెల్లి శ్రీధర్‌రావులతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి కింద జిల్లా సంధ్యారాణికి రూ.6 వేలు, రెండో బహుమతి కింద బద్రి వసంతకు రూ.4 వేలు, మూడవ బహుమతి కింద బుర్ర మాధవికి రూ.3 వేలను అందజేశారు. జగిత్యాలకు చెందిన శ్రీసాయి సూపర్‌స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు కళ్యాణ్‌కుమార్, అమితా రెడ్డి, భారతీ ఆసుపత్రి వైద్యులు రాచకొండ నాగరత్న -శ్రీనివాస్ దంపతులు, ప్రముఖ వ్యాపార సంస్థ ఆనంద్ షాపింగ్ మాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహంకాళి రాజన్న, ప్రభుత్వ ఉపాధ్యా యురాలు వుజగిరి జమునల సహకారాలతో 50 మందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ వైద్యులు నాగరత్న, అమితారెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయురాళ్లు వుజగిరి జమున, అయిత అనిత, పాఠశాల డైరెక్టర్ అజితా రావులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ముక్క వేణుగోపాల్ అధ్యక్షత వహించగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ సందవేణి శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి సిబ్బంది మురళి, రాములు, శాంతపురావు, వేణుగోపాల్, పురుషోత్తం, మల్లేశం, ప్రదీప్, రవీందర్, గంగాధర్, సదన్, గణేష్, రమేశ్, ఏబీఎన్ కెమెరామెన్లు శ్రీనివాస్, ప్రవీణ్, ఏడీవీటీ ఇన్‌చార్జిలు రాజు పాల్గొని కన్సొలేషన్ బహుమతులు అందించారు.

ముగ్గులు మహిళల ఆలోచనా విధానానికి అద్దం పడతాయి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత





ఇళ్ల ముందు వేసుకునే ముగ్గులు మహిళల ఆలోచనా విధానానికి అద్దం పడతాయని ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత-సురేశ్, మున్సిపల్ ఇన్‌చార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల పట్టణంలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు గ్రామాల్లో ఏ ఇంటి ముందు చూసినా రంగురంగుల ముగ్గులు కనిపించేవని, ఇప్పుడు అంతగా కనిపించడం లేదన్నారు. కనుమరుగవుతున్న మహిళల సాంప్రదాయాన్ని ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కాపాడే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రంగు రంగుల ముగ్గులు వేయడం, వారి ఆలోచనా విధానాన్ని ముగ్గు రూపంలో ఆవిష్కరించడం గొప్ప కల అని పేర్కొన్నారు. జిల్లాలో ప్రథమ బహుమతి సాధించిన వారు రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచి జగిత్యాలకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మీ దేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్, బొడ్ల జగదీశ్, తోట మల్లికార్జున్, ములస్త్యం లలిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు



ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకుంటున్న విజేతలు







కన్సోలేషన్ బహుమతులు అందుకుంటున్న యువతులు, మహిళలు




చాలా ఆనందంగా ఉంది
జిల్లా సంధ్యారాణి, ప్రథమ బహుమతి విజేత, మోతె గ్రామం, జగిత్యాల అర్బన్ మండలం

ముగ్గుల పోటీలో పాల్గొని మొదటి బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. మొదటి బహుమతి లక్ష్యంగా ఎంచుకొని ముగ్గు వేసి బహుమతి అందుకున్నాను. అవకాశం కల్పిస్తే రాష్ట్ర స్థాయిలో సైతం చక్కగా రాణించి జగిత్యాల పేరును నిలబెడుతా.



తొలి సారి భాగస్వామ్యమయ్యాను..
బద్రి వసంత, రెండో బహుమతి, మార్కెట్ వెనుక వీధి, జగిత్యాల

ముగ్గుల పోటీల్లో తొలిసారిగా పాల్గొన్నాను. నా ఆలోచన మేరకు ముగ్గు వేశాను. నేను వేసిన ముగ్గుకు రెండవ బహుమతి రావడం ఆనందం క లిగించింది. అవకాశం కల్పించిన ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు.



పోటీ తత్వం మరింత పెరిగింది
బుర్ర మాధవి, మూడవ బహుమతి విజేత, జగిత్యాల

ముగ్గుల పోటీలో పాల్గొనడంతో పోటీ తత్వం మరింత పెరిగింది. 120 సంఖ్యకు పైగా ఉన్న వారితో పోటీ పడి మూడవ బహుమతి గెలవడం ఎ ప్పటికీ మరిచిపోలేను. ఆంధ్రజ్యోతి యాజమాన్యం ముత్యాల ముగ్గుల పో టీలు నిర్వహించడం సంతోషంగా అనిపించింది.

కార్యవర్గం ఎన్నిక

మల్యాల, జనవరి 7: మండలంలోని ముత్యంపేట పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పన్నాటి మల్లేశం, అధ్యక్షుడిగా కట్కూరి రాజేశం, ఉపాధ్యక్షులుగా వేముల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బాలే శ్రీనివాస్, కోశాధికారిగా బాలే శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా చెటిపెల్లి రాజు కార్యవర్గ సభ్యులుగా పన్నాటి శ్రీనివాస్, అన్నందాసుల శ్రీనివాస్, పన్నాటి మహేష్, బాలే లక్ష్మీనారాయణ, వేముల శ్యామల ఎన్నికయ్యారు.

చికిత్స పొందుతూ ఒకరు మృతి

జగిత్యాలరూరల్, జనవరి 7 : జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన సిరికోట రవీంద్రచారి అప్పుల బాధతో ఈ నెల 5 పురుగుల మందుతాగి ఆత్మహత్యయత్నం చేయగా ఆదివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందినట్లు జగిత్యాలరూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు. భార్య నవ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

జగిత్యాల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఆదివారం పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన డేటా ఎంట్రీ పనితీరును పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడారు. జిల్లాలో 3,24,532 అభయహస్త దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. వాటన్నంటిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ ఎంట్రీ చేయాలని తెలిపారు. ఇందుకు 542 కంప్యూ టర్లు, ల్యాప్‌టాప్‌లు, ఆపరేటర్లను సమకూర్చామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ పనులను పర్యవేక్షిస్తున్న కలెక్టర్

తెలంగాణలో స్థానికత అంశం ప్రశ్నార్థకం

● ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ● ఉపాధ్యాయ సంఘాల కాలమానిని ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జీవన్‌రెడ్డి

జగిత్యాల అర్బన్, జనవరి 7: స్థానికత ఆధారంగా ఏర్పడ్డ తెలంగాణ లో స్థానికత అంశమే ప్రశ్నార్థకంగా మారిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవే దన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రూపొం దించిన కాలమానిని జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తె లంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయ, ఉద్యోగులు కీలకపాత్ర పోషించారన్నారు. దశాబ్ద కాలంలో తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను నీరు గార్చారని ఆరోపించారు. కేజీటు పీజీ హామీ ప్రకటనలకే పరిమితం అయ్యిందని ఆరోపించారు. క్రమబద్దీకరణను పాఠశాలల మునివేతకు ఉప యో గించారని దుయ్యబట్టారు. నిరుపేద వర్గాలకు గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలలకు పం పాల్సి వస్తుందన్నారు. బోధన సిబ్బంది నియమించి, ప్రతి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. బోధనలో ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయంగా విద్యావలంటీర్ల వ్యవస్థను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. పదోన్నతులు నిరంతర ప్రక్రియని గమనించాలన్నారు. ఎంఈవో, డీఈవోలు లేక విద్యావ్యవస్థ అదనపు బాధ్యతలతో కొనసాగుతుండడం విచారకరం అన్నారు. 317 జీవో అంశంపై శాసన మండలిలో చర్చకు తాను లేవనెత్తినట్లు గుర్తు చేశారు. ఇదే చర్చలో భాగంగా ఉమ్మడి జిల్లాను ఒక జోన్‌గా గుర్తించాలని సూచించానన్నారు. ఉద్యోగుల ఓపీఎస్ విధానం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పదోన్నతులు, ఖాళీల భర్తీకి పూర్తి బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ, పీఆర్టీయూ సంఘ బాధ్యులు భైరం హరికిరణ్, మచ్చశంకర్, రవీందర్, అమర్నాథ్‌రెడ్డి, ఆనంద రావు, చంద్రప్రకాష్ సభ్యులున్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందించాలి

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో తెలం గాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేష న్-475 ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవ త్సర క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

విద్యార్థులను ఉన్నత స్థానానికి చేర్చేలా లెక్చరర్లు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు కె తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి జైపాల్ రెడ్డి, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే అవసరం


అమెట్యూర్ అసోసియేషన్ బాధ్యులు మొగిలి

జగిత్యాల అర్బన్, జనవరి 7: ప్రస్తుత పరిస్థి తుల్లో ఆత్మరక్షణ అత్యంత ఆవశ్యకమైన అంశంగా పరిగణించబడుతుందని అమెట్యూర్ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వాలెపు మొగిలి అన్నారు. పట్టణంలోని గీతా విద్యాలయం గ్రౌండ్ ఎదురుగా పవన్ కరాటే అకాడమీలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరకంగా ధృడత్వానికి కరాటే ఎంతగానో దోహద పడుతుందన్నారు. అదే విధంగా మహిళల ఆత్మరక్షణకు కరాటే ద్వారా ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. బాల,బాలికలకు వివిధ రకాల బెల్టులను అందించామన్నారు.

ఈ కార్య క్రమంలో కోచ్ ఆరుముళ్ల పవన్, ఇన్స్పెక్టర్ ఆకాష్, శివ, జగన్ తదితరులున్నారు.



ప్రశంసాపత్రాలు, బెల్టులతో విద్యార్థులు





ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | టివోలి - సికింద్రాబాద్
జిఎస్‌ఎమ్ - మదీనగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ | మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో



ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్‌2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | టివోలి - సికింద్రాబాద్
జిఎస్‌ఎమ్ - మదీనగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ | మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో

మల్లికార్జున ఆలయంలో పట్నాలు



ఆలయంలో పట్నాలు వేస్తున్న భక్తులు

చందుర్తి, జనవరి 7: చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని మోహినికుంట మల్లికార్జునస్వామి ఆలయానికి ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. పాఠశాలలకు, కార్యాలయాలకు సెలవు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామికి పసుపు బండారితో పట్నాలు వేసి, బోనాలు సమర్పించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. డోలు చప్పుళ్లతో శివశక్తుల పూనకాలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో దర్శనానికి క్యూలైన్లో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది.

తలనీలాల టెండర్లు మళ్లీ వాయిదా?

మల్యాల, జనవరి 7: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పరిధిలో తలనీలాల సేకరణకు అధికారులు రెండో సారి టెండర్లు ఆహ్వానించినా వాయిదా పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దేవస్థానం అధికారులు ఆన్‌లైన్, బహిరంగ, సీల్డ్ టెండర్ల నిర్వహణకు గాను 8వ తేదీగా ప్రకటించారు. కాగా ఆదివారం వరకు బహిరంగ, సీల్డ్ టెండర్లకు దరఖాస్తులు దాఖలు కాలేదు. సోమవారం ఆన్‌లైన్ టెండర్లు ఓపెన్ చేయనున్నారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులు రాకపోతే రెండో సారి టెండర్లు వాయిదా పడనుంది. కాగా దేవస్థానం పరిధిలో అంతర్గత బదిలీలలో భాగంగా ఎస్టాబ్లిష్‌మెంట్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉమామహేశ్వర్‌రావుకు వేలం విభాగం కూడా కేటాయించారు.

జానపద గాయకుడు మృతి


- సంతాపం తెలిపిన ఎంపీ బండి సంజయ్



శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంపీ(ఇన్‌సెట్‌లో శివకుమార్(ఫైల్))

కరీంనగర్ కల్చరల్, జనవరి 7: కళాభారతి వేదికగా పలు కార్యక్రమాల్లో జానపద గీతాలతో అలరించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గుర్తింపు పొందిన జ్యోతీనగర్‌కు చెందిన దేశ శివకుమార్ (56) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. జిల్లా బెస్త(గంగపుత్ర) సంఘం అధ్యక్షుడిగా ఉన్న ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జానపద గీతాలతో అలరించారు. ఆయన మృతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాకారులకు తీరని లోటని పలువురు నాయకులు, కళాకారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మేయర్ వై సునీల్‌రావు, మాజీ మేయర్లు రవీందర్‌సింగ్, డి శంకర్‌లు శివకుమార్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాష్ట్ర బెస్త సంఘం అధ్యక్షుడు దీటి మల్లయ్య, టీఎన్‌జీవో నాయకుడు రాజేశం, కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, గంగామాత ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు సేర్వ లక్ష్మీనారాయణ, పట్టణ సంఘం అధ్యక్షుడు కూర ధర్మరాజు, జానపద వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గుండ్ర కృపాదానం, ఉప కార్యదర్శి గోపాల్‌రావు, కార్యదర్శి సిద్ధిపేట ప్రకాశ్, కోలాటం కళాకారుడు ఇస్మాయిల్, కళాకారులు దిండిగాల రవీందర్, కుమార్ మహర్షి, కాసు మహేందర్‌రాజు, సంగెం రాధాకృష్ణ, చిట్టి తిరుపతి, ఉపేందర్ ప్రసాద్, వైఎస్ శర్మ, అనిల్ కుమార్‌గౌడ్, కాసు మధు, ఎస్పీ రాధాకృష్ణ, తబలా శంకర్, కొండాల్‌రావు, రఘువీర్‌సింగ్, ఎలిగేటి రాజేందర్‌ప్రసాద్, గొల్లపల్లి శ్రీరాములుగౌడ్ సంతాపం తెలిపారు.

వస్త్ర దుకాణంలో అగ్నిప్రమాదం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కరీంనగర్ క్రైం, జనవరి 7: కరీంనగర్‌లోని రాజీవ్‌చౌక్‌లో మణిదీప్ ఫ్యాబ్రిక్ హౌజ్‌లో ఆదివారం వేకువ జామున అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దాదాపు 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు కరీంనగర్ ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్ తెలిపారు. మణిదీప్ ఫ్యాబ్రిక్ హౌజ్ నుంచి పొగ బయటకు వస్తుండటాన్ని గమనించిన స్థానికులు డయల్ 100కు కాల్ చేయగా కరీంనగర్ అగ్నిమాపకశాఖ అధికారులు ఘటనా స్థలంకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే షాపులోని బట్టలు దగ్ధమయ్యాయి. షాపు నిర్వాహకులు ఎప్పటిలాగానే శనివారం రాత్రి షాపును మూసివేసి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. అర్ధరాత్రి తరువాత షాపులో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకుని ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నామని ఫైర్ ఆఫీసర్ తెలిపారు. మణిదీప్ ఫ్యాబ్రిక్ హౌజ్ యజమాని తిప్పిరెడ్డి సరితారెడ్డి ఫిర్యాదుతో కేసు విచారణ జరుపుతున్నామని ఫైర్ ఆఫీసర్ తెలిపారు.

ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో చోరీ

- కంప్యూటర్లు మాయం

- మానేరు రివర్‌ఫ్రంట్, ఎల్‌ఎండీ పనుల వివరాలు వాటిలోనే?



పరిశీలిస్తున్న ఎస్సై చేరాలు

తిమ్మాపూర్, జనవరి7: మండలంలోని మహాత్మానగర్ గ్రామం ఎల్‌ఎండీ కాలనీలో గల కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం ఇరిగేషన్ డివిజన్ నెంబరు-5, ఇరిగేషన్ సర్కిల్-2 కార్యలయములో ఆదివారం దొంగతనం జరిగింది. కార్యాలయ అధికారులు, ఎల్‌ఎండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సెలవు దినం కావడంతో సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు కార్యలయం తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. కార్యల యంలో ఉన్న 4 సీపీయులు, 4 మానిటర్‌లు, రెండు ప్రింటర్లు సుమారు 2.50లక్షల విలువ గల వస్తువులను ఎత్తుకెళ్లినట్లు ఇరిగేషన్ అధికారులు ఎల్‌ఎండీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో ఇదే కార్యాలయం సమీపంలోనే వేరే ఇరిగేషన్ కార్యలయంలోనే దొంగతనం జరిగి కార్యాలయంలో ఉన్న ఫైల్‌లు దొంగిలించారు. ఈ కంప్యూటర్లలో మానేరు రివర్ ఫ్రంట్ , ఎల్‌ఎండీ పనుల వివరాలు ఉన్నట్లు చర్చ జరుగుతోంది.

● **పనిచేయని సీసీ కెమెరాలు**

ఇరిగేషన్ శాఖలో ఇరిగేషన్ డివిజన్ నెంబరు-5, కాగా దిగువ మానేరు జలశాయంకు సంబంధించి ముఖ్యమైన కార్యలయం. కీలకమైన కార్యాలయంలో సీసీ కెమెరాలు ఉన్నా అవి పనిచేయక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. దొంగతనానికి పాల్పడ్డ వారు సీసీ కెమెరాలకు అనుసంధాన బాక్సును కూడా ధ్వంసం చేశారు. ఆల్మారాలు పగలు గొట్టినట్లు అనవాళ్లు ఉన్నాయి. ఏవైనా వస్తువులు, ఫైళ్లు ఎత్తుకెళ్లారా అనే విషయం పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. సంఘటన స్థలానికి ఎల్‌ఎండీ ఎస్సై చేరాలు తమ సిబ్బందితో చేరుకొని కార్యాలయాన్ని పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు



కరీంనగర్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు చొప్పరి జయశ్రీ, డాక్టర్ మౌనిక, హరిహర జువెల్లర్స్ అధినేత, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టుమల్ల శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి ప్రతినిధులు



కరీంనగర్‌లో మాట్లాడుతున్న ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి

కరీంనగర్ కల్చరల్, జనవరి 7: "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, బెంగుళూరు.. రియల్ పార్ట్‌నర్ స్వర్గసీమ సుకేతన" ముగ్గుల పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో 60 మంది మహిళలు పాల్గొన్నారు. కరీంనగర్ భాగ్యనగర్‌కు చెందిన బండి విజయ లక్ష్మి అనే మహిళ అంగవైకల్యం ఉన్నప్పటికీ ఒక చేత్తో ముగ్గు వేసి మూడవ బహుమతి సాధించారు. ఇక్కడ ఎనిమిదేళ్ల చిన్నారి మొదలుకొని, 80 సంవత్సరాల వృద్ధురాలి వరకు పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన పోటీలకు 108 మంది మహిళలు హాజరై ముగ్గులు వేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీలకు 126 మంది మహిళలు హాజరై అవనికి రంగులు అద్దారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంలో నిర్వహించిన పోటీలో 32 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా, జిల్లా స్థాయిలో స్పాన్సర్‌గా హరిహర జువెల్లర్స్ అధినేత, చాంబరాఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టుమల్ల శ్రీనివాస్ వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా బీజేపీ మహిళామోర్చా జిల్లా అధ్యక్షు రాలు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, వైద్యురాలు డాక్టర్ మౌనిక వ్యవహరించారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి పరుచూరి జయంత్‌రావు, ఏజీఎం దండ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నూగూరి శ్రావణ్ కుమార్ (ఎడివిటీ), ఏసీఎం పాపారావు, ప్రొడక్షన్ ఇన్‌చార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్, జనవరి 7: వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి శనివారం రాత్రి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ వసతి గదుల్లో విడిది చేసిన భక్తులు ఆదివారం తెల్లవారు జామునే శ్రీపార్వతిపరమేశ్వరులను దర్శించుకునేందుకు బారులు తీరారు. భక్తులు ముందుగా ధర్మగుం డంలో పవిత్ర స్నానాలు ఆచరించి కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ఆయా క్యూలైన్‌ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకుని మొక్కు లు చెల్లించుకున్నారు. అనంతరం కోరిన కోర్కెలు తీర్చాలను కోడెమొక్కు, గండాలు తొలగిపోవాలని గండాదీపంలో నూనే పోసి రాజన్నను వేడుకున్నారు. ఆలయ అనుబంధ ఆలయాల్లో కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



వేములవాడలో క్యూలైన్‌లో వేచిఉన్న భక్తులు

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 7: రాజస్థాన్‌లో ఈనెల 9 నుంచి 13 వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాకు చెందిన క్రీడకారులు జైనపురం వంశీ, బి శివలు ఎంపికయ్యారు. డిసెంబర్ 8న తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రెడ్డవేని మధు, జిట్టవేణి శ్రీనులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యద ర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, పెటా అధ్యక్ష, కార్యదర్శులు అంతడ్పుల శ్రీనివాస్, యూనిస్ పాషా, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సంఘ బాధ్యులు కలిగేటి శ్రీనివాస్, జట్టుపల్లి అశోక్, రాజ్ కుమార్, అనుప రెడ్డి, వీర్‌పాల్ రెడ్డి, భాస్కర్, ఐతరవేని శ్రీనివాస్, వడ్లూరి రాజేందర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరి రిమాండ్

చిగురుమామిడి, జనవరి 7: మండలంలోని ఇందుర్తి, రామంచ గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న బురికి ప్రభాకర్, పల్లం నర్సయ్య అనే ఇద్దరిని ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై బండి రాజేశ్ తెలిపారు. రెండు గ్రామాల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండ అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తనిఖీ చేశామని తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని తెలిసింది. ఇందుకు గాను ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుకను ఎవరైనా తరలించుకుపోతే గ్రామస్థులు సమాచారం అందించాలని కోరారు.

నేటి నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

గంగాధర, జనవరి 7: గంగాధరలో సోమవారం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్నిస్ బాల్‌తో నిర్వహిస్తున్న టోర్నమెంటులో గెలుపొందిన జట్టుకు 30వేల నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్ జట్టుకు 15వేలు షీల్డ్‌ను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉమ్మడి జిల్లా సీనియర్స్

ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అతిథులు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 7: జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సీనియర్స్ ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 150 మంది మహిళలు, పురుషులు హాజరయ్యారు. ఈ క్రీడా పోటీలను డీవైఎస్‌వో కీర్తి రాజవీరు, సీనియర్ ఖో-ఖో క్రీడాకారులు మంగ సంతోష్, రేణులకు క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఖో-ఖో జట్లు రాష్ట్రస్థాయి పోటీల్లో విశేష ప్రతిభచాటి రాష్ట్ర చాంపియన్లుగా నిలవాలన్నారు. జిల్లాకు ఖో-ఖోలో మంచి పేరు ఉందన్నారు. ఈ సంవత్సరం కూడా ఉమ్మడి జిల్లా జట్లు ఉత్తమమైన ప్రతిభ చాటి రాష్ట్ర చాంపియన్‌గా నిలవాలన్నారు. జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నటరాజ్ రవి, వై మహేందర్‌రావులు పోటీలను పర్యవేక్షించగా, వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా ఖో-ఖో సంఘ సభ్యులు ఎ రవీందర్, డి ప్రసాద్, యోగి, సంతోష్, కరుణాకర్, బి శేఖర్, శివకుమార్, రాజబాబు, రవళి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

జమ్మికుంట, జవనరి 7: జమ్మికుంట పట్టణ పరిధిలోని పద్మశాలి వీధికి చెందిన ఒకరు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణ సీఐ బర్పటి రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పద్మశాలి వీధికి చెందిన సిలివేరు ధనుష్ (18) అనే వ్యక్తి కొంత కాలంగా మూర్ఛ వ్యాధితో బాధ పడుతున్నాడు. చికిత్స తీసుకున్నా వ్యాధి నయం కాలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ టీచర్ మృతి



రాజయ్య(ఫైల్)

కరీంనగర్ క్రైం, జనవరి 7: కరీంనగర్ గాంధీ చౌరస్తా సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యారణ్యపురి కాలనీకి చెందిన రిటైర్డ్ టీచర్ బత్తిని రాజయ్య(76) మృతిచెం దినట్లు కరీంనగర్ మూడో ఠాణా పోలీసులు తెలిపారు. విద్యారణ్యపురికి చెందిన రాజయ్య మంచిర్యాల చౌరస్తా నుంచి స్కూటీపై గాంధీ చౌరస్తా వైపు వెళ్తుండగా వెనుక వైపు నుంచి మంచిర్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మరణించినట్లు వెల్లడించారు. మృతుడి కొడుకు అనిల్ కుమార్ ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ధర్మపురిలో మల్లన్న భక్తుల సందడి

ధర్మపురి, జనవరి 7: ధర్మపురి క్షేత్రంలో ఆదివారం మల్లన్న భక్తుల సందడి నెలకొంది. షష్ఠి వారోత్సవాలు పురస్కరించుకుని క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులు నెత్తి మీద మల్లికార్జున విగ్రహాల పెట్టెను పెట్టుకుని త్రిశూలం చేత పట్టుకుని నది వద్దకు చేరుకున్నారు. అనంతరం భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానాలు చేశారు. అలాగే నదీ జలాలతో మల్లికార్జున విగ్రహాలను శుభ్రం చేశారు. నది వద్ద గల స్నానఘట్టాలు, ఇసుక మేటల పైన ప్రత్యేకంగా సైకత లింగాలు చేసి భక్తి శ్రద్ధలతో పూజించారు. ఇక్కడి నుంచి తమ గ్రామాల్లో మల్లన్న పట్నాలు వేసుకునేందుకు త్రిశూలం, ఒగ్గు డోలు చేత పట్టుకుని మెడలో పూల దండ వేసుకుని భక్తి పాటలు పాడుతూ భక్తులు విగ్రహాల పెట్టెలతో తిరుగు ప్రయాణం చేశారు. పట్నాలు వేసిన మరునాడు వేములవాడ, కొమరవెల్లి, ఓదేల, ఐనవోలు ఆలయాల్లో స్వామి వారలను దర్శనం చేసుకునేందుకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు గోదావరి నది వద్ద మల్లన్న భక్తులతో సందడి నెలకొంది. కాగా ఎల్లమ్మ పట్నాలు వేసుకునే భక్తులతో పాటు కొందరు తమ పిల్లలకు కేశ ఖండనం చేసి గంగమ్మ తల్లికి తెప్పె మొక్కులు తీర్చుకునేందుకు కూడా అధికంగా తరలి వచ్చారు. ఎగువ భాగాన గల దమ్మ న్నపేట, రాజారం వద్ద గోదావరి నది నీరు శుభ్రంగా ఉందని భావించి భక్తులు అక్కడికి వెళ్లి స్నానాలు ఆచరించారు. ఎస్సై దత్తాత్రి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు.



ధర్మపురిలో స్నానాలు ఆచరిస్తున్న మల్లన్న భక్తులు

వేంకటేశ్వర ఆలయంలో వైభవంగా లక్ష పుష్పార్చన



లక్ష పుష్పార్చన చేస్తున్న వేదపండితుడు



ప్రత్యేక అలంకరణలో స్వామి

కోరుట్ల, జనవరి 7: పట్టణంలోని వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం కొరాయి ఉత్సవం (వన మహోత్సవం) వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి సమయంలో స్వామి వారికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వేద పండితుడు బీర్నంది నర్సింహామూర్తి మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన వేదపండితులు పుష్పార్చన కార్యక్రమాన్ని జరిపారు. కొరాయి ఉత్సవంలో భా గంగా వేంకటేశ్వర - అలివేలు మంగ - పద్మావతి సహిత ఉత్సవ విగ్రహాల కు ప్రత్యేక పూజలను నిర్వహించి అభిషేకం, అర్చన కార్యక్రమాలను జరిపారు. వేంకటేశ్వర భజన మండలి సభ్యులతో భజన కార్యక్రమాలను జరిపారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

9న ఉద్యోగ మేళా

గణేశ్‌నగర్, జనవరి 7: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు మంగళవారం ఉదయం 10గంటల నుంచి 2 గంటల వరకు జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కే దేవేందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆక్సిస్ బ్యాంకు, త్రేడ్జ్ ఐటీ, నవతా రోడ్ ట్రాన్స్‌పోర్టులో పనిచేయుటకు ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్, ఐటీ మేనేజర్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, టెలి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఫార్మసిస్టు, క్లర్క్, గ్రాడ్యుయేట్ ట్రైనీ, మెకానిక్, డ్రైవర్స్, క్లీనర్ పోస్టులు కలవని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటీ, బిటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, బిఫార్మ, ఎంఫార్మ, డిఫార్మ కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. వయస్సు 18-30 సంవత్సరాల్లోపు ఉండాలని, వేతనం 12 నుంచి 25 వేల రూపాయల వకు ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు సంబంధిత విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్, ఎక్స్‌పీరియన్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో జరిగే ఉద్యోగమేళాలో పాల్గొనాలని కోరారు. ఇతర వివరాలకు 7207659969, 9700922136 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఇంటింటా శ్రీరాముని అక్షింతలు పంపిణీ



ధర్మపురిలో అక్షింతలను పంపిణీ చేస్తున్న హిందూ ధార్మిక సంఘ నాయకులు



అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న బీజేపీ, హిందు దార్మిక సంఘ నాయకులు



కొడిమ్యాలలో అక్షింతలను పంపిణీ చేస్తున్న కరసేవకులు

ధర్మపురి, జనవరి 7: ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గ్రామంలో, పట్టణంలోని తోట్లవాడ, నాయిబ్రాహ్మణవాడ, పద్మశాలివాడలో, పోచమ్మ వాడలో శ్రీరాముని అక్షింతలను ఇంటింటా ఆదివారం పంపిణీ చేశారు. రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు అయోధ్యలో అభిషేకంలో పూజించిన అక్షంతల వితరణ కార్యక్రమంలో భాగంగా పలువురు మహిళలు మంగళ హారతులు పట్టుకుని ఇంటికి వెళ్లి అక్షంతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు కోలాట ప్రదర్శనలు చేసి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రతి హిందు బంధువు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తు మ్మెనాల ఎంపీటీసీ ఆకుబత్తిని తిరుపతి, ఉపసర్పంచ్ అప్పాల మల్లేష్, నందయ్యస్వామి, బండారి లక్ష్మణ్, రంగు లక్ష్మీనరహరి, గాజు భాస్కర్, ఎడ్ల గంగరాజం, బక్కశెట్టి మల్లేశం, పురంశెట్టి శ్రీనివాస్, కొప్పుల బాను, రాజ్‌కుమార్, శేఖర్, రామకిష్టయ్య పాల్గొన్నారు.

కోరుట్ల : రాములోడి అక్షంతలకు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆదివారం శ్రీరామ దేవాలయ ప్రతిష్ఠాపనకు అయోధ్య రామందిరంలో ప్రత్యేకంగా పూజించి న అక్షంతలను పట్టణంలో ఆర్ఎస్ఎస్, విశ్వహిందు పరిషత్, బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ, హిందూ దార్మిక సంస్థ సభ్యులు శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని ఆదర్శనగర్ ప్రాతంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు ఆకుల రంజిత్ ఆధ్వర్యంలో కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. శోభాయాత్ర ద్వారా ఇంటింటికీ తిరిగి అక్షింతలను పంపిణీ కార్యక్రమం నిర్వహించంగా గృహిణులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అక్షింతలను ఇంటి వారికి అందించి రామ మందిరం నుంచి వచ్చిన ఆహ్వానం ప్రతికను చదివి వినిపించి దేవాలయ ప్రతిష్ఠాపనకు రావాలని రాలేనివారు ఆదే సమయంలో ఇంట్లో ప్రత్యేక పూజలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ, బీజేవైఎం, విశ్వహిందు పరిషత్ నాయకులు పాల్గొన్నారు.



మల్యాలలో అక్షింతలతో ఊరేగింపు

మల్యాల: అయోధ్య రాముని అక్షింతలను మల్యాలలో గడపగడపకు అందజేశారు. భక్తుల నృత్యాలతో శోభాయమానంగా ఊరేగింపు నిర్వహించారు. మల్యాల ఎల్లమ్మ ఆలయం నుంచి బ్లాక్ చౌరస్తా వరకు అక్షింతలను భక్తులకు అందజేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లోనూ ఇంటింటికి అక్షింతలను చేర్చారు.

కొడిమ్యాల : మండలంలోని వివిధ గ్రామాల్లో, మండల కేంద్రంలో గత ఏడు రోజులుగా శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన అయోధ్య రామ అక్షింతలను కరసేవకులు పంపిణీ చేస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయంలో పండితులు అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం నుంచి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను కరసేవకులు పంపిణీ చేశారు.

ఓడీఎఫ్ అవార్డుకు కోరుట్ల మున్సిపల్ ఎంపిక



కోరుట్ల మున్సిపల్ కార్యాలయం

కోరుట్ల, జనవరి 7: స్వచ్ఛ్ సర్వేక్షణ్ 2023లో భాగంగా కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో ప్రకటించిన ఓడీఎఫ్ (బహిరంగ మల విసర్జన రహితం) అవార్డుకు కోరుట్ల మున్సిపల్ ఎంపికైనట్లు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మున్సిపల్ ఛైర్మెన్ అన్నం లావణ్య - అనిల్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా స్వచ్ఛత అవార్డులను కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో గత సంవత్సరం పట్టణంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్ల వినియోగంతో పాటు బహిరంగ మల మూత్ర విసర్జన నిషేధంపై వివిధ పాఠశాల విద్యార్థులు, పారిశుధ్య కార్మికులతో చేసిన అవగాహన సదస్సులతో కేంద్ర ప్రభుత్వం గుర్తించి అవార్డుకు ఎంపిక చేసింది. గత నెల డిసెండరులో కేంద్ర ప్రభుత్వ బృందాల చేత సర్వే నిర్వహించగా బహిరంగ మల మూత్ర విసర్జన చేయని పట్టణం గా గుర్తింపు పొందింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఎంపికలో కోరుట్ల మున్సిపల్ రెండోసారి ఓడీఎఫ్ పట్టణంలో గుర్తింపు పొందడం విశేషంగా మారింది. ఓడీఎఫ్ పట్టణంగా కోరుట్ల మున్సిపల్ ఎంపిక కావడంతో పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నం లావణ్య - అనిల్, కమిషనర్ రాజేశ్వర్‌లు అభినందించారు.

నిన్న కాంగ్రెస్... నేడు బీఆర్ఎస్

సొంత గూటికి చేరిన ఎంపీటీసీ

కోరుట్ల రూరల్, జనవరి 7: కోరుట్ల మండలం అయిలాపూర్ 1 ఎంపీటీసీ బోడ గంగాధర్ శనివారం మధ్యాహ్నం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నానని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుడితో కండవా కప్పుకున్న ఆయన ఆదివారం మధ్యాహ్నం తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌ల ఆధ్వర్యంలో అయిలాపూర్ 1 ఎంపీటీసీ బోడ గంగాధర్ బీఆర్ఎస్‌లో చేరగా అతనికి కండవా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ జిల్లా మాజీ అధ్యక్షుడు చీటి వెంకట రావు, మాదాపూర్ సింగిల్ విండో ఛైర్మెన్ ఆది రెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్ నాయకులు గోపాల్, నరేందర్ రెడ్డి, సందయ్య, తుక్కారెడ్డి, రాజుకుమార్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిలో అవినీతికి చోటివ్వం

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారావు

కోరుట్ల రూరల్, జనవరి 7: కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అవినీతికి చోటు ఇవ్వమని, అలా జరిగితే సహించేది లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అధికారులను, ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని జువ్వాడి భవనంలో స్థానిక నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో మంత్రిగా రత్నాకర్‌రావు అవినీతి రహిత పరిపాలన చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో కమీషన్ల దందాలు జరిగాయని వాటిని ప్రోత్సహించిన అధికారులు వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్లాలని, ఇక్కడ పని చేయాలనుకుంటే వారి పద్ధతిని మార్చుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంబేరీ నాగభూషణం, మాజీ జడ్పీటీసీ తోగ గంగాధర్, మాజీ కౌన్సిలర్ రియాజ్, సంగ లింగం, తిరుమల గంగాధర్ నాయకులు కొంత రాజం, నహీం పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ఎంపీడీఓపై బదిలీ వేటు..?

ఇబ్రహీంపట్నం, జనవరి 7: పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణతో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కట్కం ప్రభుపై బదిలీ వేటు పడనున్నట్లు సమాచారం. మండలంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న రాజకీయ వ్యవహారాలతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన పనుల విషయంలో అలసత్వం వహిస్తున్నారని అధికార పార్టీ నాయకులు నియోజకవర్గ లీడర్ వద్ద మొర పెట్టుకున్నట్లు తెలిసింది. దీంతో సదరు లీడర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎంపీడీవోను బదిలీ చేయాలని కోరినట్లు తెలుస్తోంది. స్పందించిన ఉన్నతాధికారులు ఎంపీడీవో ప్రభుపై బదిలీ చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా సదరు ఎంపీడీవో ఇంకో కొన్ని నెలలలో పదవీ విరమణ ఉందని బదిలీ చేయవద్దని వెడుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఘనంగా మల్లన్న స్వామి బోనాలు

పాల్గొన్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



బోనం ఎత్తుకొని ర్యాలీగా వస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, జనవరి 7: మండలంలోని కాచారం గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి బోనాల పండుగను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని బోనంతో ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆదికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుట్ల, జనవరి 7: ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ 2024 టేబుల్ క్యాలెండర్‌ను ఆదివారం అసోసియేషన్ సభ్యులు ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రభుత్వం బాలికల పాఠశాల ప్రాంగణంలో మండల విద్యాధికారి నరేశం, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు గడేల భూపతి స్థానిక ఉపాధ్యాయ అసోసియేషన్ సభ్యులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షుడు ఎండీ ఆసిఫ్ ఖాన్, కార్యదర్శి వసియొద్దిన్ షకీల్, మాజీ అధ్యక్షుడు అఖిల్ అహ్మద్, మీడియా కార్యదర్శి ఆబిద్, కోశాధికారి ఫారుఖ్, సభ్యులు యూసుఫ్ అలీ, నజీముద్దిన్, జాహెద్, ముజామిల్, అహ్మద్ ఖాన్, ఖయూం పాల్గొన్నారు.

బెల్టుషాపులు మూసివేయాలి

గంభీరావుపేట, జనవరి 7 : జిల్లా వ్యాప్తంగా బెల్టుషాపులను తక్షణమే మూసి వేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టు షాపులను ఎత్తివేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపులు నడుస్తున్నాయన్నారు. గ్రామాల్లో బెల్టుషాపులతో యువత మద్యానికి బానిసలవుతున్నారని, తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నాయకులు రఘు, ప్రేమ్‌కుమార్, బాబు, వంశీ ఉన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించండి

పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతి

ధర్మపురి, జనవరి 7: ఏళ్ల తరబడి నుంచి నెలకొన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వివిధ జిల్లాలకు చెందిన కంప్యూటర్ ఆపరేటర్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మె ల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వెంట రాగా కంప్యూటర్ ఆపరేటర్లు మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందిం చారు. ఈ మేరకు వినతి పత్రం జిరాక్స్ కాపీని ఆదివారం స్థానిక విలేకరు లకు పంపించారు. రెవెన్యూ శాఖలో దాదాపు 700 మంది కంప్యూటర్ ఆప రేటర్లు ఉన్నట్లు తెలిపారు. ఇందులో 302 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు మాత్రమే బడ్జెట్, సాంక్షన్ ఆర్డర్ ఉన్నాయని పేర్కొన్నారు. గత ఐదు 5 నుండి 15 ఏళ్లుగా పని చేస్తున్న ఆపరేటర్లకు 31 నెలలుగా వేతనాలు లేవని అన్నారు. ఉద్యోగ భద్రత లేదని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వారికి వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత, టైపిస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ సాంక్షన్ ఆర్డర్ ఇప్పించాలని కోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందిం చి వెంటనే ప్రిన్సిపల్ సెక్రటరితో మాట్లాడి ఫైల్ గురించి తెలుసుకుని సమ స్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఆపరేటర్లు

వివిధ జిల్లాలకు చెందిన కంప్యూటర్ ఆపరేటర్లు మచ్చ భూమేష్, ఇరుకుల రాజేందర్, రాపర్తి సునీల్, వసీం, మధు, రాజేష్, ఆనంద్, శేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మెట్‌పల్లి, జనవరి, 7 : మెట్‌పల్లి విశాల సహకార సంఘం డైరెక్టర్ కుటుంబ సభ్యులకు ఛైర్మన్ తీగల లింగారెడ్డి ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. డైరెక్టర్ బాల్క సరోజన భర్త గంగాధర్ ఆదివారం మృతి చెందగా మృత దేహానికి నివాళులర్పించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ. 10వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ సురకంటి సంజీవ్‌రెడ్డి, డైరెక్టర్లు గోరు మంతుల మారుతి, గాజ రాజారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్, జనవరి, 7 : మండలంలోని గొర్రెపల్లిలో ఈనెల 9న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు కనుక సంజీవ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల ఒక గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ కార్యదర్శి రుద్ర రామ్‌ప్రసాద్, సభ్యులు పుప్పాల మహేష్, బెజ్జారపు ధనుష్, నాయకులు ఎర్ర రమేష్, ఆకుతోట నర్సయ్య, రాజం, ఉయ్యాల లక్ష్మణ్, రాజేందర్‌యాదవ్, అశోక్ పాల్గొన్నారు.

పద్మశాలి సుధారక సంఘం అధ్యక్షుడుగా సత్యనారాయణ

మెట్‌పల్లి రూరల్, జనవరి, 7 : మండలంలోని ఆత్మనగర్ పద్మశాలి సుధారక సంఘం అధ్యక్షుడిగా చిలివేరి సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడుగా చిలివేరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడుగా గుజ్జెటి వెంకటి, కోశాధికారిగా బాస ధనుంజయ్, కార్యదర్శిగా అన్నల్‌దాసుల వివేక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు శాలువలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శరవేగంగా ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ

జగిత్యాలరూరల్, జనవరి 7 : జగిత్యాల అర్బన్ మండల ప్రజాపరిషత్ కార్యా లయంలో ప్రజాపాలన అభయహస్తం డేటా ఎంట్రీ ప్రక్రియ శరవేగంగా పూర్తి చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో శైలజారాణి, ఎంపీఓ సలీంల పర్యవేక్షణలో అధికారులు దరఖాస్తులను డేటా ఎంట్రీ చేస్తున్నారు. ఈ నెల 17 లోపు దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో ఆ దిశగా చర్యలు చేపట్టి పనులు వేగవంతంగాపూర్తి చేస్తున్నారు.

ఫింగర్ ప్రింట్ స్కానర్ బుక్ చేస్తే పార్సిల్‌లో రాళ్లు

కోనరావుపేట, జనవరి 7 : ఫింగర్ ప్రింట్ స్కానర్ బుక్ చేస్తే అతను చేసిన పార్శిల్‌లో రాళ్లు రావడంతో ఆ యువకుడు అవాక్కయ్యాడు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన కొల్లూరి వికాస్ అని యువకుడు ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేశాడు. జనవరి 1న బుక్ చేయగా ఏడో తేదీన పార్శల్ ఇంటికి వచ్చింది. పార్శిల్ బాయ్‌కి రూ.2718 చెల్లించాడు. అతడు వెళ్లిన తర్వాత పార్సల్ విప్పి చూడగా తెల్లటి రాళ్లు కనిపించాయి. వెంటనే పార్సిల్ బాయ్‌కి ఫోన్ చేయగా తిరిగి దానిని రిటర్న్ పెట్టుకోవాలని చెప్పి వెళ్లిపోయాడు.

అబద్ధాలతో పబ్బం గడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్

కరీంనగర్ అర్బన్, జనవరి 7: ప్రజాక్షేత్రంలో గెలువలేక బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సోషల్ మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం చేయిస్తూ పబ్బం గడుపుకుంటు న్నాయని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. ప్రతిమ మల్టీప్లెక్స్‌లో బీఆర్ఎస్ నాయకులతో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జెన్‌కోలో సీఎండీ ప్రభాకర్‌రావు బోయినపల్లి సరితరావు అనే యు వతికి ఏఈ ఉద్యోగం ఇచ్చారని.. నెలకు 1.5 లక్షల జీత భత్యాలు ఇస్తున్నారని, ఆ యువతి మాజీ ఎంపీ వినో ద్ కుమార్ బంధువు అని తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్‌లో ప్రసారం చేశారని పేర్కొన్నారు. దీనిపై బీజేపీ, కాంగ్రెస్ సోషల్ మీడియా వాళ్లు దుష్ప్రచారం చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, మేయర్ సునీల్‌రావు ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

జగిత్యాల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌వీఎల్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం మున్నూరు కాపు వర్తక సంఘ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈసందర్భంగా మున్నూరు కాపుల సంక్షేమానికి అవసరమైన తన వంతు సహకారాలను అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యుడు కొక్కు గంగాదర్, వొడ్నాల రాజశేఖర్, రాజుకమార్, రాజన్న, అశోక్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సాయం అందిస్తున్న గౌడ సంఘం నాయకులు

మల్యాల, జనవరి 7: మల్యాలకు చెందిన బావు లత అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబానికి మల్యాల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. రూ.41,500లను అందించగా ఈ కార్యక్రమంలో యాగండ్ల సుమన్‌గౌడ్, కాలికంటి రాజశేఖర్‌గౌడ్, మంద నాంపెల్లి గౌడ్, ముస్కెం నరేష్, పొన్నం నరేష్, యాగండ్ల చిరంజీవి, కరబుజ సురేష్, విజయ్, అనపురపు శ్రీనివాస్, మల్యాల గణేష్, శశి పాల్గొన్నారు

యువత క్రీడల్లో రాణించాలి

వీర్నపల్లి, జనవరి 7 : మారుమూల ప్రాంత యువత క్రీడల్లో రాణించాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో క్రీడాకారులకు ఆదివారం వాలీబాల్ కిట్‌ను అందజేశారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించేందుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలి

జడ్పీ సీఈవో రఘువరన్

పెగడపల్లి, జనవరి 7 : అభయ హస్తం ఆరు గ్యారంటీల అమలు కోసం స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్రమం తప్పకుండా ఆన్‌లైన్ చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యని ర్వాహకాధికారి రఘువరన్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో గ్రామ గ్రామాన స్వీకరించిన ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆదివారం సాయంత్రం జడ్పీ సీఈవో రఘువరన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

గ్రామాల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని ఆన్‌లైన్ పూర్తి చేశారు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె.పుల్లయ్య, ఎంపీవో మహేందర్, నాయబ్ తహసీల్దార్ విష్ణువర్ధన్ ఉన్నారు.

ఒత్తిడి నుంచి ఉపశమనం కోసమే వన భోజనాలు

జగిత్యాల డిపో మేనేజర్ సునీత

జగిత్యాల అర్బన్, జనవరి 7: ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు మెకానిక్ సిబ్బంది విధుల్లో భాగంగా ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులకు ఉపశమనం కోసమే వన భోజనాలు కార్యక్రమం నిర్వహించినట్లు జగిత్యాల డిపో ఆర్టీసీ మేనేజర్ సునీత అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు ఆదివారం డిపో మేనేజర్ సునీత ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు వన భోజనాల కార్యక్రమం, ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం మేనేజర్ సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండీ సజ్జనార్ ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో రెండు దఫాలుగా సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నిజజీవితంలో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న కార్మికులకు వనభోజనాలు ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హిమబిందు, సూరిండెంట్ జగదీశ్వరీ, మెకానిక్ ఫోర్ మెన్ కవిత, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికల్ సెక్యూరిటీ తదితరులున్నారు.



వన భోజనాలు నిర్వహిస్తున్న డిపో ఉద్యోగులు

క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు మెరుగు

ధర్మపురి, జనవరి 7: క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు మెరు గుపడుతాయని ధర్మపురి మున్సిపల్ ఛైర్‌పర్సన్ సంగి సత్యమ్మ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాశెట్టివాడ యూత్ ఆధ్వర్యంలో నలుగురు చిరకాల మిత్రులు చెరుకు రాజన్న (క్రీడాకారుడు), ఒజ్జల తిరుపతి, శీలం రాజేష్ (ప్రెస్ రిపోర్టర్), తిరుమన్‌దాసు సత్యనారాయణ (న్యాయవాది) స్మారక క్రికెట్ కప్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సందర్భాల్లో మృతి చెందిన నలుగురు చిరకాల మిత్రుల జ్ఞాపకార్థం కాశెట్టివాడ యూత్ ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం ప్రశంస నీయమన్నారు. క్రీడలు మానసిక, శారీరక ధారుడ్యానికి దోహదప డుతాయని పేర్కొన్నారు. మైదానంలో క్రీడాకారులు గెలుపు ఓట మిని సమానంగా పరిగణించాలని అన్నారు. క్రీడాకారులకు తన వంతు సహకారం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ క్రికెట్ పోటీల్లో 24 జట్ల క్రీడాకారులు పాల్గొనేందుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. టోర్నమెంట్ విన్నర్ ప్రైజ్ రూ 20,000 వేలు, ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, రన్నర్ ప్రైజ్ రూ 15,000 నిర్ణయించినట్లు ఆమె వివరించారు. ఈ కార్య క్రమంలో ధర్మపురి ఓరియంటల్ కళాశాల సెక్రటరీ సంగన భట్ల రామకిష్టయ్య, మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షులు చీపరిశె ట్టి రాజేష్, కౌన్సిలర్ తిరుమన్‌దాసు అశోక్, చల్ల జనార్ధన్, కాశెట్టి రాంబాబు, నిర్వాహకులు సోమిశెట్టి రంజిత్, మాదాసు నిఖిల్, చల్ల రణధీర్, గడిపెల్లి రుతిక్, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ సంగి సత్యమ్మ